## క్లుప్తంగా

### బస్‌పాస్‌ల కోసం ప్రత్యేక క్యాంపులు

మోపాల్(నిజామాబాద్‌రూరల్) : వికలాంగులకు ఆర్టీసీ బస్‌పాస్‌ల కోసం మండలంలోని పలు గ్రామాల్లో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ లింగం నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 7న కంజర్, 9న మోపాల్, 14న నర్సింగ్‌పల్లి, 16న కులాస్‌పూర్, 21న సిర్‌పూర్, 23న న్యాల్‌కల్, 25న మంచిప్ప, 28న బాడ్సి, సింగంపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. బస్‌పాస్ కోసం వచ్చే దివ్యాంగులు సర్టిఫికెట్ తోపాటు ఆధార్‌కార్డు, సదరం సర్టిఫికెట్, 2 పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, రూ.50 తీసుకుని రావాలని సూచించారు. ఏమైనా సందేహాలు ఉంటే 9490120512 నెంబర్‌ను సంప్రదించాలని ఎంపీడీఓ తెలిపారు. దివ్యాంగులు క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

### పట్టణ ఆర్యవైశ్య కమిటీలు రాజీనామా చేయాలి



నిజామాబాద్ సిటీ : 20ఏళ్లుగా ఎన్నికలు జరుపకుండా పట్టణ ఆర్యవైశ్య అనుబంధ సంస్థల కమిటీలలో పదవుల్లో కొనసాగుతున్న కార్యవర్గం సభ్యులు కోర్టు తీర్పుని గౌరవించి వెంటనే తమ పదవులకు రాజీనామాలు చేయాలని పట్టణ అడ్‌హక్ కమిటీ అధ్యక్షుడు విశ్వనాథం శ్రీనివాస్ గుప్తా తెలిపారు. సోమవారం స్థానిక పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించడం కోసం ఆర్యవైశ్య సంఘం పట్టణ పాత కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బూరుగుపల్లి మల్లేష్. కోశాధికారి సిద్ధంశెట్టి విజయ్ కుమార్. సంయుక్త కార్యదర్శి బ్రాహ్మనపల్లి బాల్దస్. పార్శి కృష్ణంరాజు, పార్శి రాఘవేంద్ర, కొండ దేవేందర్, కస్పా సంపత్, పట్టణానికి చెందిన వైశ్య ప్రముఖులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

### రైతుబంధు క్యాలెండర్ ఆవిష్కరణ



ఇందూరు(నిజామాబాద్ అర్బన్) : రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన రైతుబంధు క్యాలెండర్‌ను సోమవారం జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు మంజుల, జిల్లా వ్యవసాయాధికారి తిరుమల ప్రసాద్, ఏవో గోపి, తదితరులున్నారు.

### దివ్యాంగులకు ఫిజియోథెరపి



ధర్పల్లి : పిల్లలకు ప్రతి రోజూ ఇంటి వద్ద వ్యాయామాలు చేయిస్తే ఫలితం ఉంటుందని ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం ధర్పల్లి మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో తెలంగాణ సమగ్ర శిక్షణ ఆధ్వర్యంలో దివ్యాంగ చిన్నారులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వ్యాయంలో పద్ధతులను పలు సూ చలనలను ఫిజియోథెరపిస్ట్ తండ్రిదండ్రులకు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మురళి తదితరులు ఉన్నారు.

### భాషా పండితుల నిరసన



నిజామాబాద్ అర్బన్ : జిల్లా విద్యాశాఖ కార్యాల యం ఎదుట సోమవారం భాషా పండితులు నిరసన వ్యక్తం చేశారు. పదోన్నతులు షెడ్యూల్లో స్థానం కల్పించాలని, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నెరవేర్చాలన్నారు. 30 ఏళ్ల నుంచి పనిచేస్తున్న పండితులకు పీఈటీలకు న్యాయం జరగడం లేదన్నారు. ఈ బదిలీ ప్రక్రియలోనైనా న్యాయం చేయాలన్నారు. డీఈ కార్యాలయం ముందు బైఠాయించారు. అనంతరం డీఈవోకు వినతిపత్రం ఇచ్చారు. ఈ నిరసనలో భాషా పండితుల జిల్లా అధ్యక్షుడు జమీల్లుల్లా, ప్రధాన కార్యదర్శి రమణాచారి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గంట్యాల ప్రసాద్ రమణి సుజాత రత్నమాల విజయలక్ష్మి ప్రమోద్ అజయ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు

# బడ్జెట్‌పై భిన్నాభిప్రాయం

రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. వ్యవసాయానికి ఆమోదయోగ్యమైన బడ్జెట్ అని నిపుణులు పేర్కొంటుండగా, విద్యారంగానికి అన్యాయం చేశారని పలువురు వ్యాఖ్యానించారు. బడ్జెట్‌పై అభిప్రాయాలు..వారి మాటల్లోనే..

### ప్రజా సంక్షేమానికి పెద్ద పీట



రాష్ట్ర బడ్జెట్ 2023–24 లో ప్రజాసంక్షేమం, వ్యవసాయ, నీటి రంగాలకు అధిక ప్రాధాన్యత నిచ్చారు. ప్రజా సంక్షేమానికి దాదాపుగా 13 శాతం నిధులు కేటాయించారు. జీవన ప్రమాణ సూచిక మెరుగవుతుంది.

– కే.రవీందర్‌రెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్, తెయూ

### వ్యవసాయరంగ బడ్జెట్



ఈ బడ్జెట్‌ను వ్యవసాయ రంగ బడ్జెట్‌గా చెప్పవచ్చు. వ్యవసాయ రంగానికి రూ.26,931 కోట్లు కేటాయించడం తెలంగాణ రైతాంగానికి శుభపరిణామం.

– తోకల సంపత్, అసిస్టెంట్ ప్రొఫెసర్, తెయూ

### విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారు



ప్రపంచస్థాయి విద్యా విధానాన్ని ప్రవేశపెడతానని ప్రకటించి మొత్తం విద్యారంగాన్ని నేటివరకు నిర్వీర్యం చేస్తున్నారు. ఈ బడ్జెట్ లో కేవలం 5.5 శాతం కేటాయించడం శోచనీయం.

– పున్నయ్య, అసిస్టెంట్ ప్రొఫెసర్, తెయూ

### కాంట్రాక్టర్ల కోసమే బడ్జెట్



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేవలం కాంట్రాక్టర్లకు ఉపయోగపడే విధంగా ఉంది. బడ్జెట్‌లో విద్య, వైద్య రంగాలను చిన్నచూపు చూశారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే నిధులు చాలా తక్కువ.

– దేగాం యాదాగౌడ్, టీడీపీ జిల్లా అధ్యక్షులు

### బీసీలకు మొండిచెయ్యి



ఆర్థికశాఖ మంత్రి హరీష్ రావు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్ర జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు అరకొర నిధులు కేటాయించి తీవ్ర నిరాశకు గురి చేశారు. బీసీలకు దళితబంధులాగా బీసీబంధు పథకాన్ని తేవాలి.

– మాడవేడి వినోద్ కుమార్, జిల్లా అధ్యక్షులు, బీసీ ఉపాధ్యాయ సంఘం

### అంకెల గారడి



కేవలం ఈ బడ్జెట్ అంకెల గారడిగా ఉంది. దళితులను ప్రతిసారి బడ్జెట్‌లో మోసం చేస్తున్నారు. అంకెల్లో నిధులు చూపించి మాయం చేస్తున్నారు. ఎస్సీ కార్పొరేషన్ నీరుగారిపోయింది.

– మైలారం బాలు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు

### ఇంటికో ఉద్యోగం..నిధులేవి..?



ఇంటికో ఉద్యోగం ఇస్తామని, ఉద్యోగాలిస్తామని చెప్పిన మాటలు నీటిమూటలయ్యాయి. కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య, పేదలకు ఉచిత వైద్యం ఎలా సాధ్యమవుతుంది. కులాల మధ్య ఘర్షణ పెట్టి ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు చూస్తున్నారు.

– సుధాకర్, సీపీఐ, జిల్లా కార్యదర్శి, నిజామాబాద్

### ఎమ్మెల్యేల జోక్యం ఉండొద్దు



దళిత బంధువు కోసం కేటాయించిన నిధులను రూ.17700 కోట్లు కేటాయించడం అభినందనీయం. ఎమ్మెల్యేల జోక్యం లేకుండా అర్హులకు దళిత బంధు అందజేయాలి.

– ఎడ్ల నాగరాజు, మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్

### విద్యారంగానికి తీవ్ర అన్యాయం



సుమారు మూడు లక్షల కోట్ల బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 19వేల కోట్లు మాత్రమే కేటాయించారు. ఈ బడ్జెట్ కేవలం జీతభత్యాలకే సరిపోతుంది తప్ప విద్య రంగా అభివద్ధికి ఏమాత్రం కూడా సరిపోదు.

– జన్నారపు రాజేశ్వర్, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి

## వైభవంగా సీతారాముల వన విహారం



జాతరకు తరలివచ్చిన భక్తులు

డిచ్‌పల్లి : డిచ్‌పల్లి ఖిల్లా రామాలయంలో నిర్వహిస్తున్న శ్రీసీతారాముల తిరుక్కల్యాణోత్సవాల్లో బాగంగా సోమవారం శ్రీసీతారాముల వన విహారం వైభవంగా జరిగింది. ఆలయ ప్రధానార్చకులు సుమిత్‌శర్మ దేశ్‌పాండే ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు పూర్ణాహుతి, బలిహారణం అనంతరం మధ్యాహ్నం గ్రామ శివారులోని మామిడి తోటలో శ్రీసీతారాముల ఉత్సవ మూర్తులను వన విహారం చేయించారు. మండలంలోని భక్తులతో పాటు చుట్టు పక్కల మండలాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. వన విహారం సందర్భంగా చక్ర తీర్థం(జాతర)ను ఘనంగా నిర్వహించారు. రాత్రికి శ్రీసీతారాములను గజవాహనంపై ఆలయానికి తోడ్కొని వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గజవాడ రాందాస్‌గుప్తా, ఆలయ కమిటీ చైర్మన్ పొద్దుటూరి మహేందర్‌రెడ్డి, సర్పంచ్ గడ్డం రాధ కిష్టారెడ్డి, సొసైటీ చైర్మన్ గజవాడ జైపాల్, ఎంపీటీసీ కొత్తూరు మానససాయి, ఉప సర్పంచ్ ఆసది రవీందర్, వీడీసీ సభ్యులు బూస నర్సయ్య, గట్టవలి సాగర్ భక్తులు పాల్గొన్నారు.

ఉత్సవాల్లో భాగంగా కీర్తిశేషులు పొద్దుటూరి చంద్రవ్వ జ్ఞాపకార్థం పొద్దుటూరి హన్మంత్‌రెడ్డి వారి కుమారులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కీర్తిశేషులు బచ్చు లక్ష్మీనారాయణ జ్ఞాపకార్థం ఆయన సతీమణి పుణ్యవతి, కుమారులు భక్తులకు పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. శ్రీలాల్‌బహదూర్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు వడపప్పు, పానకం ప్రసాదం వితరణ చేశారు.



స్వామికి పూజలు నిర్వహిస్తున్న చైర్మన్, భక్తులు



ఆటవస్తువులు కొనుగోలు చేస్తున్న భక్తులు

## పనులను వేగవంతంగా చేయండి



స్థలాన్ని పరిశీలిస్తున్న ఏసీపీ వెంకటేశ్వర్

ధర్పల్లి : మండల కేంద్రం నుంచి భీంగల్ వైపు వెళ్లే మార్గంలో కోళ్ల ఫారం వద్ద ఉన్న మూలమలుపు ప్రమాదవ స్థలాన్ని నిజామాబాద్ ఏసీపీ వెంకటేశ్వర్లు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి సోమవారం సాయంత్రం పరిశీలించారు. ప్రమాదకర మూల మలుపు వద్ద తరచూ ప్రమాదాలు చోటు చేసుకోవడంతో సీపీ నాగరాజు ఆదేశాల మేరకు ఆర్‌అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో మూలమలుపులను తొలగించి నేరుగా రోడ్డును వేయడానికి సర్వే చేపట్టారు. మూల మలుపును తొలగించి నేరుగా రోడ్డు వేయడానికి తమ భూములను ఇవ్వడానికి ముందుకొచ్చిన రైతులను ఏసీపీ వెంకటేశ్వర్లు అభినందించారు. రోడ్డు పనులను త్వరితగతిన చేపట్టి ప్రమాదాల నివారించాలని ఏసీపీ అధికారులకు సూచించారు. ఏసీపీ వెంట సీఐలు సైదా, మోహన్ ,నాయకులు హనుమంత్ రెడ్డి వీడిసి సభ్యులు తదితరులు ఉన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఖలీల్‌వాడి : గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర బృందం పాదయాత్ర చేపట్టినట్లు సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలడుగు సుధాకర్ అన్నారు. సోమవారం నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికుల పాదయాత్ర వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈనెల 12 నుంచి పాలకుర్తి నుంచి పాదయాత్ర ప్రారంభమవుతుందన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు సుదీర్ఘకాలం పోరాటం చేస్తే ప్రభుత్వం ఎలాంటి ప్రతిపాదిక లేకుండా ఆశాస్త్రీయంగా జీవో నెంబర్ 51 తీసుకువచ్చిందన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం పారిశుద్ధ్య కార్మికులకు రూపాయలు రూ.16,500, కారోబార్, బిల్ కలెక్టర్లకు రూ.19,500, కంప్యూటర్ ఆపరేటర్లకు రూ. 22,750 వేతనం చెల్లించాలన్నారు. పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పాదయాత్ర సీడీని అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సాగర్, గంగారం, పసియోద్దీన్, సాయిలు, మాధవ్, విజయ్ పాల్గొన్నారు.

## 'దేశం మొత్తం కేసీఆర్ వైపు చూస్తోంది'



మోపాల్(నిజామాబాద్‌రూరల్): దేశం మొత్తం సీఎం కేసీఆర్ వైపు చూస్తోందని, రైతుల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ముందుకు సాగుతోందని ధర్పల్లి జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్మోహన్ పేర్కొన్నారు. సోమవారం నగరశివారులోని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్మోహన్ మాట్లాడుతూ నాందేడ్‌లో జరిగిన బీఆర్ఎస్ సభకు తెలంగాణ నుంచి ఏ ఒక్క ప్రజాప్రతినిధి, నాయకులు వెళ్లలేరని, ఇది ఆయన విజన్‌కు నిదర్శనమన్నారు. సభ తుస్సుమందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను ఆయన తిప్పికొట్టారు. బీజేపీ నాయకుల ప్రకటనలను రాష్ట్ర ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదని, పసుపు బోర్డు తెస్తానని బాండ్ పేపర్ రాసిచ్చిన ఎంపీ అర్వింద్ అంతకంటే ఎక్కువ స్పైస్ బోర్డు తెచ్చానని మాయమాటలు చెప్తే రైతులు ఉరికించి కొట్టారని గుర్తుచేశారు. అసెంబ్లీలో రూ.2,90,396 కోట్లతో తెలంగాణ బడ్జెట్ ప్రవేశపెట్టినందుకు సీఎం కేసీఆర్, ఆర్థికమంత్రి హరీష్‌రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సమావేశంలో బీఆర్ఎస్ మోపాల్ అధ్యక్షుడు శ్రీనివాస్, నుడా డైరెక్టర్ అభిలాష్, నాయకులు ఆకుల తిరుమల్, కోర్వ దేవేందర్, పద్మారావు, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి



విద్యుత్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా తదితరులు

నిజామాబాద్ నాగారం : రైతులకు 24 గంటల నాణ్యమైన కరెంటు అందించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ తెలిపారు. సోమవారం భారతీయ జనతా కిసాన్ మోర్చా నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు నూతులశ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో విద్యుత్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. అనంతరం విద్యుత్ శాఖ డీఏ రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 8 నుంచి 10 గంటలు విద్యుత్తు ఇవ్వకపోవడంతో రైతాంగం పెద్ద ఎత్తున నష్టపోతోందన్నారు. నాణ్యమైన కరెంటు రాకపోవడం వల్ల మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం వలన అనేక నష్టాల గురవుతున్నారన్నారు. జిల్లాకు సంబంధించిన మంత్రి గానీ జిల్లా ఎమ్మెల్యేలు గాని వెంటనే సీఎంను ఒప్పించి రైతాంగానికి 24 గంటల కరెంటు ఇవ్వాలని లేకుంటే రాజీనామా చేయాలన్నారు. నిరసన కార్యక్రమంలో కిసాన్ మోర్చా నాయకులు, భారతీయ జనతా పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

## 'పశుమిత్రలకు పారితోషికం నిర్ణయించాలి'

ఖలీల్‌వాడి : పశుసంవర్ధక శాఖలో పనిచేస్తున్న పశుమిత్రులకు పారితోషకం నిర్ణయించాలని సీఐటీయూ నాయకురాలు నూర్జహాన్ అన్నారు. నగరంలోని సీఐటీయూ ఆఫీసులో విలేకరులతో మాట్లాడారు. ఫిబ్రవరి 15న చలో హైదరాబాద్ కార్యక్రమం సక్సెస్ చేయాలని కోరారు. ఆరోగ్య మిత్రలు గ్రామీణ ప్రాంతంలో పశువులకు వైద్యం అందించడానికి పని చేస్తున్న ఇంత వరకు జీతాలు ఇవ్వకపోవడం సరైనదికాదన్నారు. ఈ కార్యక్రమంలో మౌనిక, లక్ష్మి, మమత, జ్యోతి ఉన్నారు.

### కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

నిజామాబాద్‌నాగారం : అన్యాయంగా అక్రమంగా భూమి కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సిరికొండ మండలంలోని రావుట్ల గ్రామానికి చెందిన బి నరేష్‌గౌడ్ తెలిపారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. గ్రామ శివారులోని మూడు ఎకరాల భూమి ఉందన్నారు. అయితే కొన్ని రోజుల నుండి మా గ్రామానికి చెందిన కొందరు భూమిని ఆక్రమించుకోవడానికి ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్‌తో పాటు, సీపీ నాగరాజుకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

### బంగారం ధరలు (10గ్రాములు)

| | | | |
|---|---|---|---|
| 24 క్యారెట్స్ | 58,450 | వెండి (కిలో) | 71,500 |
| 22 క్యారెట్స్ | 53,881 | | |

– నిజామాబాద్ బిజినెస్

### కూరగాయల ధరలు (రూ.)

| | హోల్‌సెల్ | రిటైల్ | | హోల్‌సెల్ | రిటైల్ |
|---|---|---|---|---|---|
| టమాట | 8 | 15 | క్యాప్సికం | 30 | 50 |
| బెండకాయ | 60 | 80 | గాజరుగడ్డ | 25 | 40 |
| జీరకాయ | 40 | 60 | పచ్చిమిర్చి | 25 | 40 |
| దొండకాయ | 30 | 50 | దోసకాయ | 30 | 50 |
| జిర్రిసుకాయ | 30 | 50 | ఆలుగడ్డ | 20 | 40 |
| కాకరకాయ | 30 | 50 | గోబిగడ్డ | 10 | 20 |
| వంకాయ | 35 | 50 | గోబిపువ్వు | 25 | 40 |
| పాలకూర | 10 | 20 | బీట్‌రూట్ | 20 | 40 |
| మెంతికూర | 30 | 50 | గోరు చిక్కుడు | 35 | 60 |
| కొత్తిమీర | 30 | 50 | చిక్కుడుకాయ | 40 | 60 |
| పుదీనా | 40 | 60 | | | |

– ఇందూరు

### మాంసం ధరలు (రూ.)

| | | | |
|---|---|---|---|
| చికెన్ | ధరలు (కిలోకు) | డ్రెస్సుడ్ | 220 |
| | | లైవ్ | 180 |
| స్కిన్‌లెస్ | 260 | మటన్ | 750 |

### వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్–1– రైటర్ పద్మభూషణ్ – 10.40
పఠాన్ (హిందీ)– 1.25,4.20,7.20,10.15
స్క్రీన్–2– మైఖేల్ –10.35
బుట్టబొమ్మ–1.45,7.45
రైటర్ పద్మభూషణ్– 4.45,10.25
స్క్రీన్–3– మైఖేల్– 1.35,7.35,10.30
వాల్తేరు వీరయ్య–4.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్–1– పఠాన్ – (హిందీ), 12.45, 3.30, 6.15, 10.00
స్క్రీన్–2 రైటర్ పద్మభూషణ్ – 10.05
వాల్తేరు వీరయ్య– 12.45,7.20
పఠాన్–(హిందీ)– 4.05 10.40
స్క్రీన్–3– వాల్తేరు వీరయ్య–10.15
మైఖేల్–1.35 రెబల్స్ ఆఫ్ తుపాకులగూడెం –4.50
బుట్టబొమ్మ–7.50, రైటర్ పద్మభూషణ్–10.30
స్క్రీన్–4– బుట్టబొమ్మ–11.05,1.45
ప్రేమదేశం–4.25
రైటప్ పద్మభూషణ్–7.40 మైఖేల్–10.20

| | |
|---|---|
| దేవి | వీరసింహారెడ్డి |
| నటరాజ్ | పఠాన్ (హిందీ) |
| లలితామహల్ | వాల్తేరు వీరయ్య |
| శ్రీదేవి | సువర్ణ సుందరి |
| విజయ్ | మైఖేల్ |

## కంటి వెలుగులో మెరుగైన చికిత్స

మాక్లూర్ : అనుభజ్ఞులైన కంటి వైద్యులతో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని ధర్మోరా గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో అనేక మంది కంటి జబ్బులతో బాధపడుతున్నారని ,కంటి వైద్యం ఖర్చుతో కూడుకున్న వైద్యం కాబట్టే కేసీఆర్ ఆధ్వర్యంలో కంటి వెగులు శిబిరాలను ఏర్పాటు చేయించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాస్త ప్రభాకర్, ఎంపీడీవో జె క్రాంతి, మండల వైద్యాధికారి సరిత, ఎంపీవో శ్రీనివాస్, కొత్తపల్లి ఎంపీటీసీ వొక్కర పురుషోత్తంరావు, సుక్కి సుధాకర్, దారం ప్రవీణ్, ఉపసర్పంచ్ చందు తదితరులు పాల్గొన్నారు.

## ఆశాజనకంగా కేంద్ర బడ్జెట్



మాట్లాడుతున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ లింగమూర్తి

తెయూ(డిచ్‌పల్లి) : కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ దేశ భవిష్యత్‌కు ఆశాజనకంగా ఉందని ఈ బడ్జెట్ తో అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రజలందరికి అందుతాయని సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ కర్ణాటక, ఆర్థిక శాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ సత్తు లింగమూర్తి అన్నారు. యూనివర్సిటీ స్వదేశీ జారగణ మంచ్ ఆధ్వర్యంలో సోమవారం క్యాంపస్‌లోని బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల సెమినార్ హాల్‌లో 2023–24 కేంద్ర బడ్జెట్ పై నిర్వహించిన చర్చాగోష్టిలో సత్తు లింగమూర్తి ముఖ్యవక్తగా హాజరై ప్రసంగించారు. 2023–24 కేంద్ర బడ్జెట్ భారతదేశం వచ్చే 25 సంవత్సరాలలో పయనించే అమృత కాల మార్గానికి పునాదిగా భావించవచ్చన్నారు. తెయూ ఇంచార్జ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ విద్యావర్ధిని మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్ అంటేనే మొబైల్, టీవీ, బంగారం ధరలు పెంపు, తగ్గింపులే కాదని అన్ని తెలుసుకోవాలన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన డాక్టర్ నారాయణ, యూజీసీ సెల్ డైరక్టర్ సీహెచ్.ఆంజనేయులు, ఈసీ మెంబర్ కె.రవీందర్ రెడ్డి, జి.రణజీత్ మోహన్ అభిప్రాయాలను పంచుకున్నారు. వక్తలు పలువురు పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడల్లో పాల్గొనాలి





కబడ్డీ పోటీలో తలపడుతున్న క్రీడాకారులు

తెయూ(డిచ్‌పల్లి): విద్యార్థులు చదువుతో పాటు క్రీడాపోటీలు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరకదారుఢ్యంతో పాటు మానసికోల్లాసం కలుగుతుందని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి అన్నారు. తెయూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడాపోటీలను సోమవారం సాయంత్రం ఆయన ప్రారంభించారు. క్రీడల్లో గెలుపు, ఓటమి సహజమని క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని సూచించారు. తొలిరోజు ఐఎంబీఏ, జార్జిరెడ్డి జట్లు కబడ్డీ (పురుషులు) పోటీల్లో తలపడగా 8 పాయింట్స్‌తో జార్జిరెడ్డి జట్టు విజయం సాధించింది. తర్వాత బాలికల కబడ్డీ పోటీల్లో అప్లయిడ్ ఎకనామిక్స్ జట్టు విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో తెయూ ఫిజికల్ డైరెక్టర్ బీఆర్‌నేత, కాంట్రాక్టు అధ్యాపకుడు దత్తహరి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోడ అనిల్, జిల్లా అధ్యక్షుడు రాచకొండ విఘ్నేష్, వర్సిటీ కార్యదర్శి కే.శ్రీశైలం, ఉపాధ్యక్షుడు సాయి ప్రసాద్, సంధ్యరెడ్డి, వెంకటేష్, నవీన తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

సుభాష్‌నగర్: ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్‌ను టీఎన్‌జీవో నాయకులతో తన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా శాలువా, పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. అనంతరం వివిధశాఖల ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. సమస్యల పట్ల కలెక్టర్ సానుకూలంగా ఉన్నారని ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ అలుక కిషన్ తెలిపారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి అమృత్‌కుమార్, నాయకులు చిట్టి నారాయణరెడ్డి, శేఖర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

